# బర్నబా కనికరం చూపించాడు

పిల్లలకు బోధించేవారు L4b పాఠం చదివి అధ్యయనంచేయాలి.

ఇతరులను ప్రేమించమని, శత్రువులను క్షమించమని సంతోషంతో అందరికీ సహకరించమనీ యేసు మనకు ఆజ్ఞాపించాడు.

**ప్రార్థన :** “పరలోకమందున్న మా తండ్రీ, నీవు మమ్మల్ని క్షమించినట్టుగా మేం కూడా ఇతరులను, చివరికి మా శత్రువులను కూడా క్షమించగలగడానికి మాకు నీబి సహాయం కావాలి”.

**1. కనికరంతోనూ తగ్గింపుతో కూడిన మనసుతోనూ ఇతరులకు సేవచేయడానికి దేవుని వాక్యంతో సిద్ధపడండి.**

**అపో.కా. 4:34–47** చదివి సహవాసంలో అవసరంలో ఉన్న విశ్వాసులున్నప్పుడు బర్నబా ఏం చేశాడో తెలుసుకొండి.

**అపో.కా. 9:24–27లో** ప్రజలంతా సౌలుకు భయపడుతున్నప్పుడు బర్నబా ఏం చేశాడో చూడండి.

**అపో.కా. 11:20–30లో** క్రింది విషయాలు కనుక్కోండి.

- ద్వేషించబడిన హెల్లేనీయులు (గ్రీకులు) క్రైస్తవులైనప్పుడు బర్నబా ఏం చేశాడు?
- క్రైస్తవులైన హెల్లేనీయులకు మంచి బోధకుడు అవసరమైనప్పుడు బర్నబా ఏం చేశాడు?

**అపో.కా. 15:1–4లో** అన్యజనులలో క్రైస్తవులైన వారు యూదా ఆచారాలను పాటించాలని యూదులైన క్రైస్తవులు పట్టుబట్టినప్పుడు పౌలు మరియు బర్నబా ఏం చేశాడో చూడండి.


**యోహాను 13:34–35 లో** తన శిష్యులందరు ఏం చేయాలని యేసు ఆదేశించాడో తెలుసుకోండి.

**మత్తయి 20:1–16లో** క్రొత్త విశ్వాసుల పట్ల మనస్పందన ఎలా ఉండాలో కనుక్కోండి. వారి కన్నా మనం క్రీస్తు కొరకు ఎంతో ఎక్కువ సేవ చేసినా, ఆయన కొరకు వారికన్నా ఎక్కువ శ్రమపడినా ఫర్వాలేదు.

**1 కొరింథి 13వ అధ్యాయంలో...**

- మనం ప్రేమతో మన మన తలాంతులను మరియు వరాలను ఉపయోగించకపోతే వాటి విలువేముంటుంది?
- ప్రేమ ఎటువంటిది?
- ప్రేమ ఎటువంటిది కాదు?
- ప్రేమ ఎటువంటి పనులు చేస్తుంది?
- ప్రేమ ఎటువంటి పనులు చేయదు?

**లూకా 23:33–34** మరియు **అపో.కా. 7:58–60లో** యేసు మరియు స్తెఫెను ఏమని ప్రార్థించారో చూడండి. విశ్వాసులు తమ శత్రువుల విషయంలో ఏం చేయాలో ఆ వాక్యభాగాలు స్పష్టంగా తెలియజేస్తాయి.



**రోమా 14:1–5లో** ప్రభువైన యేసును సేవించే విషయంలో భిన్నాభిప్రాయాలుగల వారిని ఏ విధంగా గౌరవించాలో కనుక్కోండి.

**2. మీ జతపనివారితో కలసి వారమంతటి కొరకు కార్యక్రమాలు తయారు చేసుకొండి.**

తమ పట్ల వ్యతిరేకంగా ప్రవర్తించిన వారిని క్షమించలేని విశ్వాసులను, ద్వేషించే విశ్వాసులను జ్ఞాపకం చేసుకొని వారు క్షమించగలిగేలా సహాయం చేయమని వారితో కలిసి దేవున్ని ప్రార్థించండి.

క్రింద వ్రాయబడిన విధంగా మాట్లాడే విశ్వాసులకు మీరే విధంగా సలహాలనిచ్చి సరియైన మార్గంలో ఉంచుతారో చర్చించండి.

- ఫలానా వ్యక్తి ఎవరెవరికో మంచి ఉద్యోగాల నిప్పించ్చాడు. కానీ నాకు మాత్రం ఏ సాయం చేయలేదు.
- ఫలానా వ్యక్తి తన బోధలో నన్ను గాయపర్చాడు. ఇంకెప్పుడూ వారి సంఘానికి వెళ్ళను.
- ఫలానా వ్యక్తి మా సహవాసాన్ని నడిపించే విధానం నాకు నచ్చదు. ఏమి తెలియని వాళ్ళు కూడా ఏదో మాట్లాడే అవకాశం ఇస్తుంటాడు.
- ఆ కొత్త సభ్యులు మురికి బట్టలేసుకొన్నారు. అదొక లాంటి యాసతో మాట్లాడుతున్నారు. నాకసలు వారితో ఉండాలని అనిపించడంలేదు.

పౌలు – తిమోతి నాయకుల శిక్షణ పాఠం C5e లో ఇవ్వబడిన “క్రొత్త నిబంధన ఒకరికొకరు” నియమాలను” సంపాదించి, అందరూ కలిసి చదవండి లేదా ఈ పాఠం చివర్లో ఇవ్వబడిన సారాంశాన్ని చదవండి.

**3. మీ జతపనివారితో కలిసి ఆరాధన సమయం కొరకు కార్యక్రమ ప్రణాళిక తయారు చేసుకొండి.**

సందర్భానికి తగిన కార్యక్రమాలను ఎన్నుకొండి.

పాఠం మొదటి భాగంలో ఇవ్వబడిన వాక్యభాగాలన్నింటిని కానీ, వాటిలో కొన్నింటినిగానీ నాటికలా ప్రదర్శించండి.

పాఠం మొదటి భాగంలో నేర్చుకొన్న విషయాల నుండి ప్రశ్నలడగండి.

పిల్లలు అభ్యాసం చేసిన నాటిక పద్యం మొదలైన అంశాలను ప్రదర్శించడానికి ఏర్పాట్లు చేయండి.

క్రొత్త నిబంధనలోని ఒకరికొకరు నియమాలను సమీక్షించి వాటిని ఏ విధంగా ఆచరణలో పెట్టాలో విశ్వాసులందరు చర్చించాలి.

**ప్రభురాత్రి భోజనం** పరిచయం చేయడానికి యోహాను 6:1–14లోని కథను చెప్పాలి లేదా చదవాలి. యేసు ఆకలిగొన్న ప్రజలకు ఏ విధంగా ఆహారం పెట్టాడో దానిలో ఉంది. ఇప్పుడు కూడా విశ్వాసులమైన మనకు ఆత్మీయ ఆహారాన్ని మరియు ఆత్మీయ పానాన్ని ఆయన దయచేస్తాడని వివరించండి.

సమయముంటే ఎవరైనా తమకిష్టమైన ఒక కవిత చదవవచ్చు.

దుష్టుడొకడు తన తిరస్కారమును ప్రకటించెను.
  త్వరలో చిమ్మచీకటి దానిముద్ర సృజించెను!
మనుష్యులు దిక్కుమాలిన వారుగా అభివృద్ధి చెందుట వాయిచ్చ
  మరియు గాఢమైన దు:ఖ విచారములో వారు దొర్లుదురు!
మనుష్యుల యొక్క దు:ఖ మూలుగులు మరియు భాదాకరమైన నిట్టూర్పులు
  దెయ్యము యొక్క చెవులకు తీయని శ్రవణానందములు
నరకము యొక్క జోకర్ వారి కన్నీరు చూచుటకు మందహాసము చేసెను
మరియు వారి సంతోషము మృతి నొందినప్పుడు నవ్వుచుండెను.

**అందరు కలిసి 1 యోహాను 13:14 కంఠస్థం చేయండి.**

అందరు చిన్నచిన్న గుంపులుగా విడిపోయి ఒకరితో ఒకరు అపజయాలను పంచుకొండి, శత్రువుల కొరకు ప్రార్థించండి మరియు ఒకరి నొకరు ప్రోత్సహించుకొండి.

## క్రొత్త నిబంధనలోని ఒకరి-కొకరు నియమాలు

**1. ప్రేమ**

ఒకరినొకరు ప్రేమించండి : యోహాను 13:34-35; 5:12,17; రోమా. 12:10; 1 థెస్స. 4:9; 1 యోహాను 3:11,14,23; 4:7,11,12; 2 యోహాను 1:5; 1 పేతురు 1:22.

ధర్మశాస్త్రాన్ని నెరవేర్చడానికి ఒకరినొకరు ప్రేమించాలి. రోమా. 13:8

ఒకరిపట్ల ఒకరికున్న ప్రేమను వృద్ధి చేసుకోవాలి. 2 థెస్స. 1:3

ఒకరియెడల ఒకరు ప్రేమలో అభివృద్ధి చెంది వర్ధిల్లాలి. 1 థెస్స. 3:12

అనేక పాపములను కప్పేవిధంగా ఒకరినొకరు గాఢంగా ప్రేమించాలి 1 పేతురు 4:8

**2. సహవాసము మరియు సమాధానము**

ఒకరితో ఒకరు సహవాసం కలిగి ఉండాలి. 1 యోహాను 1:7

ఒకరినొకరు క్షమించాలి: ఎఫెసి. 3:13; 4:32; కొలస్సి. 3:13

పవిత్రమైన ముద్దుతో ఒకరినొకరు అభినందించుకోవాలి (కొన్ని సంస్కృతులలో కౌగలించుకొంటారు) : రోమా16:16; 1 కొరింథి. 16:20; 2 కొరింథి. 13:12; 1 పేతురు 5:14

రొట్టెవిరిచి ప్రభు సంస్కారాన్ని ఆచరించడానికి ఒకరికొరకొకరు వేచి చూడాలి : 1 కొరింథి. 11:33

ఒకరి శ్రమలనొకరు భరించాలి : 1 కొరింథి. 12:26

**3. పరిచారము**

తమకున్న కృపావరములతో ఒకరికొకరు పరిచారం చేయాలి. 1 పేతురు 4:10

ఒకరికొకరు ప్రేమతో పరిచారం చేయాలి : గలతీ. 5:13

ఒకరిపట్ల ఒకరు దయకలిగి ఉండాలి : 1 థెస్స. 5:15

ఒకరినొకరు పరామర్శించాలి : 1 కొరింథి. 12:25

ఒకరి భారాలను ఒకరు భరించాలి : గలతి. 6:2

వినయ మనస్సుకు గుర్తుగా ఒకరి పాదాలనొకరు కడగాలి. యోహాను 13:14

ఒకరితో ఒకరు కలసి పనిచేయాలి 1 కొరింథి. 3:9; 2 కొరింథి. 6:1

**4. బోధించుట**

ఒకరికొకరు బోధించాలి : కొలస్సి. 3:16

ఒకరికొకరు ఉపదేశించాలి : రోమా 5:14

**5. ప్రోత్సహించుట**

ఒకరినొకరు ప్రోత్సహించుకోవాలి : కొలస్సి. 3:16; హెబ్రీ. 10:25

ఒకరికొకరు బుద్ధిచెప్పుకోవాలి లేదా హెచ్చరించుకోవాలి : హెబ్రీ. 3:13

ఒకరితో ఒకరు సత్యం మాట్లాడాలి : ఎఫెసి. 4:25

ఒకరికొరకొకరం ప్రాణం పెట్టడానికి సిద్ధంగా ఉండాలి : 1 యోహాను 3:16

ప్రేమ చూపడానికి మరియు మంచి పనులు చేయడానికి ఒకరినొకరు పురికొల్పుకోవాలి. హెబ్రీ. 10:24

**6. ప్రార్థించుట, ఒప్పుకొనుట, బలపర్చుట**

ఒకరికొకకొకరు ప్రార్థించండి : యాకోబు 5:16

మన పాపాలను ఒకరితో ఒకరం ఒప్పుకోవాలి. యాకోబు 5:16

ఒకరినొకరు బలపర్చుకోవాలి. 1 థెస్స. 4:18; 5:1,11

కీర్తనలతోనూ, ఉపదేశముతోనూ, భాషలు మాట్లాడడంతోనూ దానికి అర్థంచెప్పడంతోనూ ఒకరినొకరు బలపర్చుకోవాలి. 1 కొరింథి. 14:26

కలిసి దేవున్ని మహిమపర్చాలి. రోమా 15:6

**7. వినయమనస్సుతో ఐక్యతను పెంపొందించాలి**

ఒకరినొకరు గౌరవించుకోవాలి. రోమా. 12:10

ఒకరితోఒకరు ఏకమనస్కులై యుండాలి. 2 కొరింథి. 13:11; రోమా. 12:16; 15:5

ఒకరినొకరు విమర్శించుకోవద్దు. రోమా. 14:13

ఒకరినిగూర్చి ఒకరు చెడుగా మాట్లాడవద్దు. యాకోబు 4:11; 5:9

ఒకరికొకరు లోబడాలి. ఎఫెసి. 5:21

ఒకరిపట్ల ఒకరు "దీనమనస్సు" లేదా "నమ్రత" అనే వస్త్రాన్ని ధరించుకోవాలి. 1 పేతురు 5:5

**8. అనురక్తితో జీవించుట**

ఒకరి పట్ల ఒకరు సహనం కలిగిఉండాలి. ఎఫెసి. 4:2

ఒకరితో ఒకరు శాంతి సమాధానాలతో జీవించాలి. మత్తయి 9:50

ఒకరికొకరు ఆతిథ్యమివ్వాలి: రోమా 15:7; 1 పేతురు 4:9

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net